మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :149 ఎడిటర్: గొడిశాల సోమయ్య శనివారం 26-10-2024 పేజీలు :4 వెల : 2రూ

# ఇకపై రెట్టింపు ప్రయోజనం!

## దీపావళి వేళ వ్యాపారులకు మోదీ సర్కార్ భారీ కానుక..



నమస్తే హైదరాబాద్ : దీపావళికి ముందు, తమ వ్యాపారాన్ని విస్తరించాలని మరియు విస్తరించాలని యోచిస్తున్న పారిశ్రామికవేత్తలకు నరేంద్ర మోదీ ప్రభుత్వం పెద్ద బహుమతిని అందించింది. ఇప్పుడు వారు ప్రధాన మంత్రి ముద్రా యోజన కింద గతంలో కంటే రెట్టింపు రుణాన్ని పొందగలుగుతారు. ప్రధాన మంత్రి ముద్రా యోజన కింద ముద్ర లోన్ పరిమితిని ప్రస్తుతం ఉన్న రూ. 10 లక్షల నుంచి రూ. 20 లక్షలకు పెంచారు. ఈ నిర్ణయానికి సంబంధించి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను జూలై 23, 2024న సమర్పిస్తూ, ప్రధాన మంత్రి ముద్రా యోజన కింద ఇచ్చే రూ. 10 లక్షల రుణ పరిమితిని రూ. 20 లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించారు . ఇప్పుడు ఈ ప్రకటన అమలులోకి వచ్చింది. ఈ పరిమితిని పెంచడం వల్ల ముద్రా పథకం లక్ష్యాన్ని చేరుకోవడంలో దోహదపడుతుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ పేర్కొంది. నిధులు అవసరమయ్యే కొత్త పారిశ్రామికవేత్తలకు ఇప్పుడు వారి వ్యాపార వృద్ధి, విస్తరణకు మరిన్ని నిధులు అందించవచ్చు.

ప్రస్తుతం ప్రధాన మంత్రి ముద్రా యోజనలో శిశు, కిషోర్, తరుణ్ అనే మూడు కేటగిరీల కింద రుణాలు అందజేస్తున్నారు. ఇప్పుడు తరుణ్ ప్లస్ పేరుతో కొత్త కేటగిరీని ప్రారంభించారు. ముద్రా యోజన కింద రూ. 50,000 వరకు రుణం ఇవ్వాలనే నిబంధన ఉంది. కిషోర్ పథకం కింద, వ్యాపారం చేసే వారు రూ. 50,000 నుండి రూ. 5 లక్షల వరకు ముద్ర రుణం తీసుకోవచ్చు. తరుణ్ పథకం కింద రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షల వరకు రుణం ఇవ్వాలనే నిబంధన ఉంది. తరుణ్ యోజన కింద తీసుకున్న రుణాన్ని విజయవంతంగా తిరిగి ఇచ్చిన వ్యాపారవేత్తలు ఇప్పుడు తమ వ్యాపార వృద్ధి, విస్తరణ కోసం తరుణ్ ప్లస్ కేటగిరీ కింద రూ. 10 లక్షల నుండి రూ. 20 లక్షల వరకు రుణాలు పొందగలుగుతారు. ప్రధాన మంత్రి ముద్రా యోజన కింద, మైక్రో యూనిట్ల కోసం క్రెడిట్ గ్యారెంటీ ఫండ్ కింద రూ. 20 లక్షల వరకు రుణాలపై హామీ కవరేజీ ఇవ్వడం జరుగుతుంది.

# మోదీ నిర్ణయాలు అద్భుతం.



నమస్తే హైదరాబాద్ : వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతదేశ ఆర్థిక వ్యవస్థపై ప్రపంచ పెట్టుబడిదారులకు విశ్వాసం పెరుగుతోంది. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీసుకుంటున్న చర్యలపై ప్రపంచవ్యాప్తంగా పారిశ్రామికవేత్తలు ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. ఈ క్రమంలోనే 'కెనడాస్ వారెన్ బఫెట్'గా పేరు తెచ్చుకున్న, ఫెయిర్‌ఫాక్స్ ఫైనాన్షియల్ హోల్డింగ్స్ %జజుూ% ప్రేమ్ వాట్సా ప్రధాని మోదీని అభినందించారు. భారతదేశం రెండంకెల ఆర్థిక వృద్ధిని సాధించగల సామర్థ్యంపై తన విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారడానికి ఇది అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లో జన్మించిన ప్రేమ్ వాట్సా, ఇప్పుడు టొరంటోలో 97 బిలియన్ డాలర్ల కంపెనీకి నాయకత్వం వహిస్తున్నారు. దక్షిణ కొరియా, జపాన్, చైనా వంటి దేశాలు చాలా కాలం పాటు ఈ ఘనతను సాధించాయని ఆయన గుర్తు చేశారు. ఇటీవల భారతదేశ పర్యటన సందర్భంగా, వాట్సా ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా వంటి ఆయన కార్యక్రమాలను అత్యుత్తమమైనవిగా పేర్కొంటూ ప్రశంసించారు. మోదీ నాయకత్వంలో భారతదేశం 10% వార్షిక ఆర్థిక వృద్ధిని అందించగలదని ప్రేమ్ వాట్సా విశ్వాసం వ్యక్తం చేశారు. భారతదేశంలో తెలివైన, కష్టపడి పనిచేసే వ్యక్తులు పుష్కలంగా ఉన్నారని, ఈ లక్ష్యాన్ని సాధించడం సాధ్యమవుతుందని వాట్సా ఉద్ఘాటించారు. యుఎస్‌కి ఉన్నది ఉచిత సంస్థ. భారతదేశం దానిని స్పేడ్స్‌లో పొందుతోంది. మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా ఈ కార్యక్రమాలన్నీ ప్రధానమంత్రిచే అత్యద్భుతమైనవి. మరియు ప్రధానమంత్రి 10% ఆర్థిక వృద్ధిని అందిస్తారని నేను భావిస్తున్నాను అని ఆయన ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. భారతదేశం కోసం తన 2047 లక్ష్యాలను చేరుకోవడానికి ప్రధానికి సహాయపడుతుంది. కొరియా, జపాన్, తైవాన్ దశాబ్దాలుగా చేశాయి. ఇక్కడ చాలా మంది తెలివైన, కష్టపడి పనిచేసే వ్యక్తులు ఉన్నారు. మోదీ నాయకత్వంలో ఎవరూ దానిని సాధించలేకపోవడానికి కారణం లేదన్నారు.

# బ్రో.. బీరు తాగుతున్నావా.. ఇది చూడు ఓసారి..



నమస్తే హైదరాబాద్ : ధారూరు, అక్టోబరు 25: ప్రస్తుత కాలంలో చాలా మంది బీరు తాగుతుంటారు. సంతోషమైనా.. బాధైనా.. వెంటనే వైన్ షాపులో తేలిపోతుంటారు. ముఖ్యంగా యువత.. నలుగురు స్నేహితులు కలిశారంటే చాలు.. ఇక బీర్ల జాతరే. చల్ల చల్లని బీర్లను కుమ్మేస్తుంటారు. మీరు కూడా బీర్లు తెగ తాగేస్తున్నారా? చల్లగా ఉందని ఏమీ చూసుకోకుండా గటగటా మింగేస్తున్నారా? ఆగండి.. ఒక నిమిషం చూడండి. అవును.. బీరు కొనుగోలు చేయడానికి ముందు.. ఆ బీర్ బాటిల్‌ను సరిగా చెక్ చేయండి. లేదంటే మీకు డబ్బులు లాస్.. చూడకుండా తాగేస్తే ఆరోగ్యమూ దెబ్బ తింటుంది.

మరి ఇంతలా ఎందుకు చెబుతున్నామంటే ఈ కథనం చదివితే మీకే అర్థమవుతుంది. తాగేందుకు కొన్న బీరు బాటిల్‌లో గుర్తుతెలియని అవశేషం కన్పించడంతో కొనుగోలుదారులు భయందోళనకు గురయ్యారు. ధారూరులోని ఓ వైన్ షాపులో కొన్న బీరు సీసాలో ఏదో అవశేషం ఉందని సదరు వ్యక్తులు గుర్తించి ఫొటో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దీంతో ఆ ఫోటో వైరల్ అయ్యింది. కేరెల్లికి చెందిన లక్ష్మీకాంత్ రెడ్డి, అనంతయ్య విందు కోసమని రూ. 4 వేల విలువైన వివిధ బ్రాండ్ మద్యాన్ని కొనుగోలు చేశారు. ఓ కంపెనీ స్ట్రాంగ్ బీరు సీసాలో గుర్తుతెలియని అవశేషం కన్పించడంతో అవాక్కయ్యారు. బీరు బాటిల్లో ఉన్నది బల్లి అవశేషం అనుకొని భయాందోళనకు గురయ్యారు. బాటిల్‌ను ఓపెన్ చెయ్యకుండా వైన్ షాప్‌కి వెళ్లి యజమానిని ప్రశ్నించారు. తనకు సంబంధం లేదని షాప్ ఓనర్ దబాయించాడు. దీంతో లక్ష్మీకాంత్ రెడ్డి బీరు బాటిల్ ఫొటో తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయగా అది వైరలైంది. ఇదిలా ఉంటే సదరు సైన్స్ అమ్మింది కంపెనీ బీరేనా! లేక టేబుల్ వేసి నకిలీ బీరేమైనా అమ్ముతున్నారా? అని మద్యం కొనుగోలుదారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై మద్యం ప్రియులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటివి జరగకుండా ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని, పొరపాట్లు చేసే తయారీదారులు, పంపిణీదారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# పొంగులేటి బాంబులు తుస్సే..



నమస్తే హైదరాబాద్ : సిరిసిల్ల, అక్టోబర్ 25: బీఆర్ఎస్ ప్రభుత్వంలో అక్రమాలకు పాల్పడిన నేతల అరెస్టులు తప్పవని, త్వరలోనే బాంబులు పేలతాయంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిచేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఎలాంటి బాంబులకు భయపడేది లేదని తేల్చిచెప్పారు. చంద్రబాబు, వైఎస్ఆర్ వంటి వారితోనే పోరాటం చేశామని.. మీరో లెక్కా అంటూ విరుచుకుపడ్డారు. పొంగులేటి బాంబులు తుస్సే అంటూ మాజీ మంత్రి వ్యాఖ్యలు చేశారు. "ఏం పీక్కుంటారో పీక్కోండి.. నీ బాంబులకు భయపడలేదు. కేసులకు భయపడేది లేదు. మేం ఒరిజినల్ బాంబులకే భయపడలేదు. దొంగ కేసులు పెడితే పెట్టుకో. నీ ఈడీ కేసులు, మోడీ కాళ్ళు మొక్కిన బాంబుల గురించి చెప్పు. చంద్రబాబు, వైస్సార్‌తోనే కొట్లాడినం.. ఈ చిట్టి నాయుడు ఓ లెక్కనా. అడ్డమైన కేసులు పెట్టి జైలుకు పంపితే పంపు.. ఆర్ఆర్ టాక్స్‌లపై మేం వచ్చాక లెక్క తెలుస్తాం. సీఎం రేవంత్ బామ్మర్ది, పొంగులేటి బాగోతాలు అన్నీ బయటకు తీస్తాం. చావుకు మేం భయపడం" అంటూ కేటీఆర్ స్పష్టం చేశారు.

# కేసీఆర్ కుటుంబం గజినీలా మారింది:



నమస్తే హైదరాబాద్ : వికారాబాద్: అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో ఓటమితో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కుటుంబం గజినీలా మారిందని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విమర్శించారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ భవన్లో శుక్రవారం జరిగిన ప్రజా పాలన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ.. "ఓటమి దెబ్బతో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులు గజినీలా మారిపోయారు. వాళ్లు చేసిన తప్పుల్ని మర్చిపోయి నిత్యం అబద్ధాలు మాట్లాడుతున్నారు. గజినీ సినిమాలో హీరో మాదిరి వాళ్ల ప్రవర్తన ఉంది. బీఆర్ఎస్ పదేళ్లలో ఎన్నడూ రేషన్ కార్డులు ఇవ్వలేదు. కానీ ఇచ్చామని కేసీఆర్ కుటుంబ సభ్యులు ప్రచారం చేసుకుంటున్నారు.

2లో

# తెలంగాణకు స్మార్ట్ షూ కంపెనీ..



నమస్తే హైదరాబాద్ : తెలంగాణలో ఇప్పటికే అనేక జాతీయ, అంతర్జాతీయ సంస్థలు పెట్టుబడులు పెట్టాయి. మరికొన్ని సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తున్నారు. రాష్ట్రంలో ప్రధానంగా హైదరాబాద్ నగరంలో వ్యాపార అనుకూల వాతావరణం ఉండటంతో చాలా కంపెనీలు క్యూ కడుతున్నాయి. తాజాగా.. మరో అంతర్జాతీయ సంస్థ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది. మెడికల్, స్మార్ట్ బూట్ల ఉత్పత్తిలో ప్రపంచంలోనే అగ్రగామిగా ఉన్న షూఆల్స్ కొరియన్ కంపెనీ తెలంగాణలో

2లో

# రేవంత్ నీ సవాల్‌ను స్వీకరిస్తున్నా..



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్, అక్టోబర్ 25: మూసీ ప్రాజెక్ట్‌ను వ్యతిరేకిస్తున్న వారు మూడు నెలల పాటు మూసీ పరివాహక ప్రాంతాల్లో నివాసం ఉంటే ప్రాజెక్టును విరమించుకుంటానంటూ ముఖ్యమంత్రి రేవంత్ చేసిన సవాల్‌ను స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

2లో

# కేసీఆర్ కుటుంబం గజినీలా మారింది:

దామగుండంలో నేవీ రాడార్ కు భూమి కేటాయించింది కేసీఆర్ ప్రభుత్వమే. ఇప్పుడు తాము కాదంటూ అబద్ధాలు చెబుతున్నారు. ఓటమి దెబ్బతో వారు ఇలా మాట్లాడుతున్నారు.ఉదయం నుంచి సాయంత్రం వరకు బీఆర్ఎస్ నేతలు అబద్ధాలు చెప్పడం తప్ప నిజాలు చెప్పే పరిస్థితి లేదు. వాటినే పదేళ్లు విన్నాం. ఇకపై ప్రజలు మోసపోవద్దు. కేసీఆర్ తనకోసం తన కుటుంబం కోసం పని చేశారు. ఇప్పుడున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన మాట కోసం పని చేస్తున్నారు. ప్రజలకిచ్చిన హామీలు నేరవేర్చే వరకు కష్టపడతాం. గతంలో కేసీఆర్ గురుకుల పాఠశాలలు పెట్టి కులాల వారిగా విద్యార్థులను విభజించారు. మా సర్కార్ ప్రతి నియోజకవర్గానికి ఒక అంతర్జాతీయ మోడల్ స్కూల్ నిర్మిస్తోంది. అన్ని వర్గాల ప్రజలకు అందులో ప్రవేశాలు కల్పిస్తాం" అని గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.

# రేవంత్ నీ సవాల్‌ను స్వీకరిస్తున్నా..

మూసీ ప్రాంతాల్లో పేదల ఇళ్ల కూల్చివేతలకు వ్యతిరేకంగా ఇందిరాపార్క్ వద్ద బీజేపీ మహాధర్నాను చేపట్టింది. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ... "సీఎం రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నాం.. మూసీ పరివాహక ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రజల కోసం వారి ఇళ్లలో నివాసం ఉ ఒడేందుకు మేము సిద్ధం" అని స్పష్టం చేశారు.

# తెలంగాణకు స్మార్ట్ షూ కంపెనీ..

పెట్టుబడులు పెట్టేందుకు రెడీ అయింది. ఈ మేరకు షూఆల్స్ ఛైర్మన్ చెవోంగ్ లీతో పాటు కంపెనీ ప్రతినిధులు, తెలంగాణ ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో భేటీ అయ్యారు.రాష్ట్రంలో 750 ఎకరాలు కేటాయిస్తే రూ.300 కోట్లతో స్మార్ట్ షూ ఉత్పత్తి కేంద్రాన్ని నెలకొల్పుతామని షూ ఆల్స్ ప్రతినిధులు మంత్రిని కోరారు. ఈ కంపెనీ ద్వారా 87 వేల మందికి ఉపాధి అవకాశాలు దక్కుతాయన్నారు. ఈ మేరకు గిగా ఫ్యాక్టరీ ప్రతిపాదనను మంత్రి ముందు ఉంచారు. షూ అడుగు భాగాన (సోల్స్) మెడికల్ చిప్ ఉండే బూట్లు తయారు చేస్తామని.. పది వేల అడుగులు వేస్తే గంటకు 25 వాట్ల విద్యుత్తు ఉత్పత్తి అవుతుందన్నారు. డయాబెటీస్, ఆర్థరైటిస్ ఉన్న వారికి ఈ స్మార్ట్ షూ ద్వారా ఉపశమనం కలుగుతుందని చెప్పారు.తమ కంపెనీ ఉత్పత్తుల తయారీ కోసం తెలంగాణలో 750 ఎకరాల భూమి అవసరమవుతుందని చెప్పారు. షూ కంపెనీ ప్రతినిధుల ప్రతిపాదనకు మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించారు. షూఆల్స్ అభ్యర్థన అత్యంత ప్రాధాన్యమైనదిగా భావించి తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. భారీ షూ కంపెనీ తెలంగాణలో నెలకొల్పి ఇక్కడి నుంచే దేశీయ అవసరాలకు, అమెరికాతో పాటు ప్రపంచ మార్కెట్లకు స్మార్ట్ షూ సరఫరా చేస్తారని వివరించారు. షూ తయారీలో జంతువుల చర్మాన్ని వినియోగించడం వల్ల ఇక్కడ ట్యానరీలు అవసరమవుతాయని చెప్పారు. ఇలా యాన్సిల్లరీ పరిశ్రమలతో అనేక తెలంగాణలో వేల మందికి ఉపాధి దొరుకుంన్నారు. ప్రపంచ మార్కెట్లకు తెలంగాణ ఒక హబ్‌గా మారుతుందని వెల్లడించారు.ఇక స్మార్ట్ హెల్త్ సిటీ ఏర్పాటుతో లక్షల సంఖ్యలో ఉద్యోగావకాశాలు ఏర్పడతాయని మంత్రి శ్రీధర్ వెల్లడించారు. తెలంగాణలోని టైర్ %××%, టైర్ %×××% నగరాల్లో ఏర్పాటు చేసే పక్షంలో ఈ ప్రతిపాదనను తాము పరిశీలిస్తామని చెప్పినట్లు వెల్లడించారు.

# ఐకెపి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

– కళ్యాణ్ లక్ష్మి చెక్కులు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలంలోని మన్ పహాడ్ దేవుని గుట్ట తండా తూర్పు తండా గ్రామంలోని శుక్రవారం ఐకెపి సెంటర్ వద్దు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసి. ఎంపీడీవో కార్యాలయంలో కళ్యాణ్ లక్ష్మి చెక్కులు లబ్ధిదారులకు చేతుల మీదుగా పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం రూపొందించిన పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని యశస్విని రెడ్డితెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడని వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో ప్రభుత్వ మద్దతు ధరతో విక్రయించుకోవాలన్నారు . సన్న వడ్లకు 500 వందల రూపాయలతో బోనస్ కూడా ప్రభుత్వం చెల్లిస్తుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిన తర్వాత రైతులు సంతోషంగా ఉ ఒదన్నారు, ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, ఎంపీడీవో, ఎమ్మార్వో, ఐకెపి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు , పాల్గొన్నారు

# తుంగతుర్తి ఎస్ఐ క్రాంతి కుమార్ ని సన్మానించిన డీజేఎఫ్ సభ్యులు.

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 25: తుంగతుర్తి పోలీస్ స్టేషన్ లో నూతనంగా సబ్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శుక్రవారం స్థానిక డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలకు కాపాడుతానని పేదలకు న్యాయం చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో డీజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు కొండగడుపుల ఎల్లయ్య, మండల అధ్యక్షులు గుండగాని రాము, కోశాధికారి ఇరుగు సైదులు, సభ్యులు గుండగాని




రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి తోటి విద్యార్థులు ఆర్థిక సాయం అందజేత



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలంలోని పెద్దమడూరు గ్రామానికి చెందిన 9వ తరగతి చదువుతున్న విద్యార్థి తండ్రి దూడల సోమయ్య ఇటీవల గుండెపోటుతో మరణించగా. విషయం తెలుసుకున్న తొమ్మిదో తరగతి తోటి విద్యార్థులు శుక్రవారం తమ తోటి చదువుకునే విద్యార్థి బాధను అర్థం చేసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 25 కేజీల బియ్యం 2000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దమడూర్ హై 9వ తరగతి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రణాళిక బద్దంగా అభివృద్ధి పనులు చేపడుతాం : గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

నమస్తే హైదరాబాద్ ( శేరిలింగంపల్లి న్యూస్): శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ గౌలిదొడ్డి లో రూ.49.55 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఈ రోజు కాలనీ వాసులతో కలిసి పరిశీలించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి .ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి గారి మాట్లాడుతూ డివిజన్ లో ప్రణాళిక బద్దంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో కూడా మరిన్ని పనులు చేపట్టి కాలనీలలో మౌనిక వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు.నాణ్యతా విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా నిర్ణీత సమయంలో సీసీ రోడ్డు పనులను పూర్తి చేయాలని కార్పొరేటర్ అధికారులకు ఆదేశించారు.డివిజన్ పరిధిలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరిస్తున్నట్లు వారు తెలిపారు. గచ్చిబౌలి



డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు.ప్రజలకు మేలైన మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు తిరుపతి,సీనియర్ నాయకులు భిక్షపతి, ప్రసాద్, సునీల్, ప్రసాద్,శ్రీను, రాజు,గోవింద, యాదయ్య ,వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్,స్థానిక నేతలు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# చందానగర్ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ లో వజ్రాల ప్రదర్శన



నమస్తే హైదరాబాద్( శేరిలింగంపల్లి న్యూస్)వాణిజ్యరంగంలో ప్రపంచస్థాయిలో గుర్తింపు పొందిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ సంస్థ %ౌ%.బంగారు కొనుగోలుదారుల కోసం ఎప్పటికప్పుడు నూతన ఒరవడికి శ్రీకారం చుడుతోంది. వినియోగదారుల అభిరుచులకనుగుణంగా బంగారు ఆభరణాలను కళానైపుణ్యతతో%ౌ% నాణ్యతగా తయారు చేస్తోంది. శుక్రవారం చందానగర్ షోరూంలో ' అద్వితీయ మైన్ డైమండ్స్ వజ్రాల ప్రదర్శన' నిర్వహించింది.నేటి నుండి 30 అక్టోబర్ వరకు ఈ వజ్రాల ప్రదర్శన షో కొనసాగుతుందని షోరూం హెడ్ దీపక్ కుమార్ తెలిపారు.అనంతరం చందానగర్ శాఖ నిర్వాహకులు దీపక్ మాట్లాడుతూ వినియోగదారులు అన్కట్ ఆభరణాల ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణలుగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వారి బ్రాండ్ల సమాహారం, వివాహ, పార్టీ సంబరాల కోసం ' ఎరా' అన్కట్ వజ్రాలతో పొదిగిన విశిష్టశ్రేణి సమకూర్చినట్లు తెలిపారు. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ సంస్థలో ఎన్నో అద్వితీయమైన%ౌ% ఆకర్షణీయమైన.. బంగారు వజ్రాభరణాలు సరసమైన ధరలకు లభిస్తాయన్నారు.తమ సంస్థ వార్షిక ఆదాయంలో నుంచి సామాజిక బాధ్యతగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

# ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయనిధి : పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ

నమస్తే హైదరాబాద్ ( శేరిలింగంపల్లి న్యూస్): ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఆపన్న హస్తంలా ఆదుకుంటుందని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్ గోకుల్ ప్లాట్స్ కు చెందిన నాంచారమ్మ, కొండాపూర్ డివిజన్ సిద్దిక్ నగర్ కి చెందిన మణి లకు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.1,20,000/ – ఒక లక్ష ఇరవై వేల రూపాయలు ఆర్థిక సాయం మంజూరైంది. ఈ సందర్భంగా శుక్రవారం వివేకానందనగర్ లోని ఎమ్మెల్యే అరికపూడి గాంధీ ఆయన నివాసంలో లబ్దిదారులకు ఒక్కరికి రూ. 60 వేల రూపాయల చెక్కులను అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ సీఎం సహాయనిధి పేదలకు ఆసరాగా నిలిచి ప్రాణాలను కాపాడుతోందని అన్నారు.ముఖ్య మంత్రి సహాయ నిధితో నేడు నిరుపేదలు కార్పోరేట్ ఆసుపత్రుల్లో



చికిత్స పొంది ప్రాణాలు కాపాడుకుంటున్నారని తెలిపారు. నిరుపేదల ఆరోగ్యం విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బ్రిక్ శ్రీనివాస్,సజీవ రెడ్డి,పోతుల రాజేందర్ , %వీణ% ఇబ్రహీం ,సాంబయ్య,ప్రభాకర్, శ్రీధర్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి,మనోజ్, వెంకటేశ్వర రెడ్డి, దేవా ,హరిప్రకాష్ ,వెంకట రాంబాబు, బాలరాజు, వెంకటేశ్వరరావు, సంఘం మహేష్,యాదగిరి మరియు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జోలికి వస్తే రాజకీయంగా బొంద పెడతాం -కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బిక్కి శ్రీను



నాగారం, నమస్తే హైదరాబాద్ :(అక్టోబర్ 25) మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జోలికి వస్తే రాజకీయంగా బొంద పెడతామని ఖబర్దార్ గాదరి కిషోర్ కుమార్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బిక్కి శ్రీను హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గురించి మాట్లాడే స్థాయి అర్హత నీకు లేదు అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం లో నీవు చేసిన ఆరాచకాలకే ప్రజలు గత ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. ఇకనైనా మారకపోతే తుంగతుర్తి నియోజకవర్గం లో ప్రజలు తిరగనియ్యారని అన్నారు. రాజకీయాల్లో అనుభవజ్ఞులు రాష్ట్ర మంత్రి పదవిలో ఉన్నటువంటి గొప్ప వ్యక్తిని కొజ్జా అని మాట్లాడటం నీ డబ్బు బలుపు అహంకారానికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కడారి సోమయ్య, చిప్పలపల్లి ఉపేందర్, కొమ్ము యాకస్వామి,కడియం శ్యాంప్రసాద్,పత్తేపురం రాఖి, మల్లెపాక గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహా పాదయాత్రకు బయలుదేరిన మాల మహానాడు నాయకులు




నాగారం, నమస్తే హైదరాబాద్ :(అక్టోబర్ 25.)మాలల మహా పాదయాత్రకు నాగారం మండలం నుండి వివిధ గ్రామాల మాల మహానాడు నాయకులు శుక్రవారం భద్రాచలం కు బయలుదేరి వెళ్ళినారు. బయలుదేరి వెళ్లిన వారిలో ఫణిగిరి మాల మహానాడు గ్రామ శాఖ అధ్యక్షులు గోరంట్ల లక్ష్మయ్య, జిల్లా నాయకులు గోడిశాల అనిల్, చిలుకూరి చిరంజీవి, చిలుకూరి మణికుమార్,బూరుగుల ఎల్లయ్య, యాట వినోద్, బందెల శేఖర్,నాగారం గ్రామ శాఖ అధ్యక్షులు ఎలుక ప్రసాద్ తదితరులు వెళ్ళినారు.

# కబ్జాదారులను కఠినంగా శిక్షించాలి- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



నమస్తే హైదరాబాద్ (కూకట్ పల్లి): కూకట్పల్లి నియోజకవర్గం లోని ప్రశాంత్ నగర్ పాత కోర్ట్ భవనం ఎదురుగా ఉన్న స్మశానవాటిక స్థలాన్ని ఇటీవల కొందరు వ్యక్తులు తప్పుడు సర్వే నంబర్లతో కబ్జా చేస్తున్నట్లు దాయర్ గూడా బస్తీ వాసులు స్థానికులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకురావడం జరిగింది. దీంతో శుక్రవారం ఉదయం స్థానికులు బస్తీవాసులతో కలిసి స్మశానవాటికను పరిశీలించారు. సర్వే నంబర్ 200 లులో సుమారు ఐదు ఎకరాలకు పైగా భూమినీ స్మశాన వాటిక కోసం వదలటం జరిగిందని ఇందుకు అధరంగా రెవెన్యూ రికార్డులు ఉన్నాయని తెలిపారు. ఇప్పటి వరకు శ్మశాన వాటిక అధీనంలో ఉన్న భూమిని కొందరు వ్యక్తులు కబ్జా చేసేందుకు ప్రయత్నించడం సిగ్గు చేటని, కబ్జాదారులు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు. జిహెచ్ఎంసి రెవెన్యూ, పోలీసు అధికారులు ఈ విషయమై తగిన విచారణ చేస కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రశాంత్ నగర్ ప్రాంతంలో నాలాలు స్మశాన వాటికలను కబ్జా చేస్తున్న వారిపై మున్సిపల్ అధికారులు రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి



నమస్తే హైదరాబాద్ ( శేరిలింగంపల్లి న్యూస్) : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ ఐ సరితా పటేల్ తెలిపిన వివరాల ప్రకారం.. యాదాద్రి జిల్లా భువనగిరి కి చెందిన లౌద్య లాల్ సింగ్ నాయక్ (42) పాపిరెడ్డి కాలనీలో నివాసం ఉంటూ చందానగర్ భారత్ పెట్రోల్ పంపు వెనుక ఇసుక సరఫరా చేసే బిజినెస్ చేస్తున్నాడు.కాగా శుక్రవారం ఉదయం 7 గంటల సమయంలో ఇసుక తీసుకువచ్చేందుకు వెళ్లి మధ్యాహ్నం 12.30 గంటలకు పాపిరెడ్డి కాలనీలో ఉన్న ఇంటికి భోజనం కోసం వచ్చాడు.అనంతరం భోజనం ముగించుకుని తిరిగి 12.50 గంటలకు స్కూటీ మీద ఆయన వ్యాపారం చేసే చోటుకు వెళ్తూ అనూ ఫర్నీచర్ వద్ద యూటర్న్ తీసుకుంటుండగా మియాపూర్ నుండి బీహెచ్ఈఎల్ కి వెళ్తున్న లారీ డ్రైవర్ అతివేగంతో వచ్చి స్కూటీని ఢీకొట్టాడు. దీంతో కింద పడ్డ లాల్ సింగ్ పైకి లారీ వెళ్లడంతో అక్కడికక్కడే మరణించాడు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకొని ఘటనా స్థలిని పరిశీలించారు. మృతుడిని పోస్ట్ మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య భారతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజలు యువకులు స్వచ్ఛందంగా రక్త దానం చేయాలి -ఎస్ఐ. ఎం ఐలయ్య



నాగారం, నమస్తే హైదరాబాద్ :(అక్టోబర్ 25) ప్రజలు,యువకులు స్వచ్ఛందంగా రక్త దానం చేయాలని ఎస్ఐ ఎం. ఐలయ్య శుక్రవారం ఒక ప్రకటన లో అన్నారు.పోలీసు అమర వీరుల దినోత్సవం సందర్భంగా రేపు అనగా 26.10.2024 శనివారం రోజున ఉదయం 6:00 గంటలకు జిల్లా పోలీసు కార్యాలయం సూర్యాపేట యందు "రక్తదాన శిబిరం " నిర్వహించడం జరుగుతుంది. కావున స్వచ్ఛందంగా నాగారం మండల ప్రజలు,యువకులు పాల్గొని రక్తదానం చేసి మరొకరి ప్రాణం కాపాడాలని పిలుపు నిచ్చారు.

# చలో పాలకుర్తి విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన ధరావత్ రామ్ సింగ్ నాయక్




దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు దేవరుప్పుల మండల కేంద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రాంసింగ్ మాట్లాడుతూ పాలకుర్తి మండలం మేకల తండా కు చెందిన గిరిజన బిడ్డ పోలీస్ స్టేషన్లో పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్న తరుణంలో ఈ దారుణం అధికార పార్టీ నాయకుల ప్రభుత్వ హత్యగా భావిస్తూ వారి కుటుంబానికి న్యాయం చేయాలని ఈరోజు ఉదయం 11 గంటలకు నిరసన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి రాష్ట్ర మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఐపీఎస్ అధికారి రాష్ట్ర పార్టీ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, మరియు రాష్ట్ర పార్టీ నాయకులు,మహిళలు, గిరిజన నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని,విజయవంతం చేయగలరని ధరావత్ రామ్ సింగ్ నాయక్ పిలుపునిచ్చారు.

# లంచం తీసుకుంటూ ఏ సి బి కి దొరికిన ఏ ఈ రాజ్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ సన్నీ



ఘట్కేసర్ అక్టోబర్ 25 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ కార్యాలయంలోని ఏ ఈ రాజ్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ సన్నీ ని ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకెళ్తే ఘట్కేసర్ కు చెందిన శివరాత్రి కుమార్ అనే కాంట్రాక్టర్ ఎదులబాద్ గణేష్ నిమజ్జన ఏర్పాట్ల కోసం రెండు టెండర్లలో మూడు క్రేన్లకు గను 8 లక్షల రూపాయల బిల్ అయ్యింది, 8 లక్షల డబ్బులు కోసం ఏఈ రాజశేఖర్ ను పలు మర్లు సంప్రదించగా తనకు రావలసిన 8 లక్షల రూపాయలు కు గను అక్షరాల 1లక్ష, 50000 రూపాయలు డిమాండ్ చేశాడు, కాంట్రాక్టర్ అంత ఇచ్చు కోలేనని, 80000 బేరం కుదిరింది, ఏ సి బి అధికారులను సంప్రదించడు, రంగం లోకి దిగిన ఏ సి బి అధికారులు, బోడుప్పల్లో ని ఏ ఈ రాజ్ శేకర్ నివాసంలో 50,000 లంచం తీసుకుంటుండగా రెడ్ హండ్రెడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు. ఇదే చెక్కు నిమిత్తం వర్క్ ఇన్స్పెక్టర్ సన్నీ 60000 డిమాండ్ చేయగా 30000 గూగుల్ పే ద్వారా సన్నీ తీసుకున్నట్లు గుర్తించి అతనిని కూడా అరెస్టు చేశామని ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ తెలియజేశారు.

# పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి) : ఆల్విన్ కాలనీ124 డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీ లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గత ఎన్నో సంవత్సరాలుగా పూజలందుకుంటున్న పెద్దమ్మ తల్లి అమ్మవారికి ఆలయాన్ని నిర్మించుకోవడం సంతోషకరమైన విషయం అని అన్నారు. కాలనీ ప్రజలందరూ ఐకమత్యంగా ఉండి ఆలయ నిర్మాణాన్ని పూర్తిచేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జి.రవి, మరేళ్ల శ్రీనివాస్, షౌకత్ అలీ మున్నా, అగ్రవాసు, పి.మహేష్, కె.నాగయ్య గౌడ్, సౌందర్య, వాలి నాగేశ్వరరావు, మహేష్, నాగేష్, మధూమ్, కృష్ణ, గోపిచారి, రాజు, బాలు, శ్రీను, తిరుపతి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# గ్యార్మీ షరీఫ్ కార్యక్రమం లో పాల్గొన్న బండి రమేష్



నమస్తే హైదరాబాద్ (కూకట్ పల్లి):కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జమీర్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి అల్లాపూర్ డివిజన్ సఫదర్ నగర్ లో నిర్వహించిన గ్యార్మీ షరీఫ్ శుభ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పాల్గొన్నారు ప్రత్యేక ప్రార్థనలు చేశారు మూడువేల మందికి అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తూము వేణు , మొయిజుద్దీన్, విటల్ రెడ్డి, కనకయ్య, సయ్యద్ ఐజాజ్ , మస్తాన్ రెడ్డి, నజీర్, ఇర్ఫాన్, శివ చౌదరి, సంతోష్ , కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## సినిమా



# అరెరే.. ఎవరీ అమ్మాయి..





బాలీవుడ్ బ్యూటీ క్వీన్ ఐశ్వర్యారాయ్ క్రేజ్, పాపులారిటీ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. 50 ఏళ్ల వయసులోనూ ఆమె అందం, గ్లామర్ ఏ మాత్రం తగ్గలేదు. ఇప్పుడు ఇండస్ట్రీలో ఉన్న కుర్ర హీరోయిన్లు కూడా ఐష్ అందం ముందు దిగదుడుపే. గతంలో వేగంగా సినిమాలు చేసిన ఐశ్వర్య అభిషేక్ ని పెళ్లి చేసుకున్న తర్వాత సినిమాల్లో నటించడం తగ్గించింది. వీరికి ఆరాధ్య అనే కూతురు కూడా ఉంది. ఈ మధ్య ఐశ్వర్య, అభిషేక్ ల విడాకుల వార్తలు నెట్టింట బాగా వైరలవుతున్నాయి. ఇక సినిమాలు బాగా తగ్గించేసిన ఐష్ ఈ మధ్యన సోషల్ మీడియాకు కూడా చాలా దూరంగా ఉంటోంది. అయితే అచ్చం ఆమె లాగే కనిపించే ఒక పాకిస్తాన్ అమ్మాయి ఫొటోలు ఇప్పుడు నెట్టింట తెగ వైరలవుతున్నాయి. ఐశ్వర్యారాయ్ లాగే ముక్కు, అందమైన నీలి కళ్ళు ఉండడంతో నెటిజన్లు ఆమె ఫొటోలను ఐశ్వర్యారాయ్ ఫొటోలతో పోల్చినెట్టింట తెగ వైరల్ చేస్తున్నారు. ప్రస్తుతం ఐష్ డోపెల్ గ్యాంగర్ లా నెట్టింట సందడి చేస్తోన్న ఈ ముద్దుగుమ్మ మరెవరో కాదు పాకిస్తాన్ కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కన్వాల్ సీమా. పేదల గురించి మాట్లాడే వేదికగా, వారికి సహాయం చేసే 'మై ఇంపాక్ట్ మీటర్' అనే డిజిటల్ కంపెనీని నిర్వహిస్తోంది సీమా. ఇటీవల పలు న్యూస్ ఛానెల్స్ ఇంటర్వ్యూల్లోనూ పాల్గొన్న ఆమె ఫొటోలు నెట్టింట బాగా వైరలవుతున్నాయి. న్వాల్ సీమా స్కూల్ చదువు మాత్రమే పాకిస్తాన్ లో పూర్తి చేసింది. ఆ తర్వాత అమెరికా, ఇంగ్లాండ్ లలో ఉన్నత చదువులు అభ్యసించింది. ఆ తర్వాత సొంతంగా వ్యాపారం చేయాలనే ఉద్దేశంతో 200 బిలియన్ డాలర్ల విలువైన కంపెనీలో ఉద్యోగాన్ని వదులుకుని స్వదేశానికి వచ్చింది. ఇప్పుడు పాకిస్తాన్ లో తన స్టార్టప్ కంపెనీని నిర్వహిస్తోంది. కాగా తనని ఐశ్వర్యారాయ్ తో పోల్చడం, ఐష్ డూప్లికేట్ అని నెటిజన్లు చేయడంపై కన్వాల్ సీమా స్పందించింది. 'నన్ను ఐశ్వర్యారాయ్ డూప్లికేట్ అని చెప్పడం నచ్చలేదు. నా ఐడెంటిటీ నాకు ఉంది' అంటూ కామెంట్స్ చేసింది.

# భారత్‌లో పెరుగుతున్న సర్వైకల్ క్యాన్సర్ కేసులు..




మన దేశంలో గర్భాశయ క్యాన్సర్ కేసులు, మరణాల సంఖ్య ప్రతీయేట గణనీయంగా పెరుగుతున్నాయి. %ఔనూ% ప్రకారం..2022 సంవత్సరంలో మన దేశంలో 1.27 లక్షలకు పైగా గర్భాశయ క్యాన్సర్ కేసులు నమోదయ్యాయి. సర్వైకల్ క్యాన్సర్ కారణంగా సంభవించే మొత్తం మరణాలలో 25 శాతం ఒక భారతదేశంలోనే సంభవిస్తున్నాయి. దీనికి ప్రధాన కారణం దేశంలో చాలా వరకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ కేసులు అడ్వాన్స్‌డ్ అంటే చివరి దశలో గుర్తించడమే. ఈ క్యాన్సర్ లక్షణాల గురించి మహిళలకు తెలియకపోవడమే దీనికి ప్రధాన కారణం. దీని కారణంగా వ్యాధి ఆలస్యంగా గుర్తించబడుతుంది. అప్పటికి చాలా ఆలస్యం అవుతుంది. అటువంటి పరిస్థితిలో మహిళలు సర్వైకల్ క్యాన్సర్ ప్రారంభ లక్షణాల గురించి సరైన అవగాహన కలిగి ఉండాలి.ముందుగా సర్వైకల్ క్యాన్సర్ అంటే ఏమిటో తెలుసుకుందాం..

ఈ క్యాన్సర్ మహిళల్లో గర్భాశయ ముఖద్వారంలో మొదలవుతుంది. సెర్విక్స్ అంటే స్త్రీల ప్రైవేట్ పార్ట్‌లలో ఉండే భాగం. ఇది గర్భం దిగువ భాగంలో ఉంటుంది. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ గర్భాశయ ముఖద్వారంలో ప్రారంభమవుతుంది. దానిని సకాలంలో గుర్తించకపోతే, అది శరీరంలోని ఇతర భాగాలకు వ్యాపిస్తుంది. మహిళల్లో హ్యూమన్ పాపిల్లోమావైరస్ (%ూఎ%) వల్ల గర్భాశయ క్యాన్సర్ వస్తుంది. %ూఎ% అనేది లైంగిక సంపర్కం ద్వారా వ్యాపించే ఒక సాధారణ సంక్రమణం. ఈ వైరస్ స్త్రీ శరీరంలోకి ప్రవేశించినప్పుడు రోగనిరోధక వ్యవస్థను నాశనం చేస్తుంది. కానీ కొన్ని సందర్భాల్లో ఈ వైరస్ నాశనం అవదు. ఫలితంగా సంవత్సరాల తరబడి గర్భాశయంలో పెరుగుతూనే ఉంటుంది. దీని కారణంగా ఈ ప్రాంతంలో ఉన్న కొన్ని కణాలు వేగంగా పెరగడం ప్రారంభిస్తాయి. కణాల అనియంత్రిత పెరుగుదల క్యాన్సర్‌కు దారితీస్తుంది. చాలా సందర్భాలలో మహిళలకు ఈ క్యాన్సర్ గురించి ప్రారంభదశలో తెలియదు.

చికిత్స ఎలా జరుగుతుంది?

సఫ్దర్‌జంగ్ హాస్పిటల్‌లోని ఓంకో గైనకాలజీ విభాగంలో డాక్టర్ సలోని చద్దా మాట్లాడుతూ.. గర్భాశయ క్యాన్సర్ వచ్చినప్పుడు, క్యాన్సర్ కణితిని తొలగించడానికి శస్త్రచికిత్స ద్వారా చికిత్స చేస్తాం. ఇతర చికిత్సలలో క్యాన్సర్ కణాలను చంపే మందులు ఉండవచ్చు. ఇందులో రోగికి కీమోథెరపీ ఇస్తారు. రోగికి రేడియోథెరపీతో కూడా చికిత్స చేస్తారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను ముందుగానే గుర్తిస్తే సులువుగా నివారించవచ్చు. అయితే చాలా వరకు ఆలస్యంగా గుర్తిస్తారని డాక్టర్ సలోని చెప్పారు. లక్షణాల గురించి అవగాహన లేకపోవడమే దీనికి ప్రధాన కారణం. అటువంటి పరిస్థితిలో మహిళల్లో ఈ క్యాన్సర్ గురించి అవగాహన కల్పించడం చాలా ముఖ్యం. క్యాన్సర్‌ను సకాలంలో గుర్తిస్తే, సులభంగా చికిత్స చేయవచ్చు. ఇది క్యాన్సర్ మరణాలను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది.

# బజాజ్ నుంచి మరో స్టైలిష్ పల్సర్ బైక్..



అనంతరం విడుదలైన పలు వాహనాలు కస్టమర్ల ఆదరాభిమానాలు పొందాయి. ఈ నేపథ్యంలో ఇటీవల బజాజ్ పల్సర్ ఎన్ 125 విడుదలైంది. స్టైలిష్ లుక్ తో యువతకు బాగా ఆకట్టుకుంటోంది. బజాజ్ పల్సర్ ఎన్ 125 బైక్ ను రెండు రకాల వేరియంట్లలో తీసుకువచ్చారు. మన దేశంలో రూ.94,707 (ఎక్స్ షోరూమ్) ప్రారంభ ధర కు అందుబాటులో ఉంది. పల్సన్ శ్రేణిలో కొత్తగా చేసిన ఈ మోటారు సైకిల్ ఎంతో ఆకట్టుకుంటోంది. హెడ్ ల్యాంప్ లను పాయింటెడ్ ప్యానళ్లతో జత చేశారు. ల్యాంప్ ల కింద టెలిస్కోపిక్ ఫోర్కులు మందపాటి ప్లాస్టిక్ ట్రిమ్ తో అమర్చారు. ఇంజిన్ పై నలుపు రంగును పేయింట్ చేశారు. స్ప్లిట్ స్పీట్లు దీనికి స్పోర్టివ్ లుక్ ను తీసుకువచ్చాయి. చంకీ టైర్ హగ్గర్, స్మార్ట్ లుక్కింగ్ టెయిల్ ల్యాంపులు, సింగిల్ పీస్ గ్రాబ్ రైల్ అదనపు ప్రత్యేకతలు.బజాజ్ పల్సర్ ఎన్ 125 మోటారు సైకిల్ రెండు రకాల ట్రిమ్ లలో అందుబాటులో ఉంది. రెండింటిలో యూఎస్ బీ చార్జింగ్ తో బ్లూటూత్ కనెక్టివిటీకి మద్దతు ఇచ్చే డిజిటల్ ఇన్ స్ట్రుమెంట్ క్లస్టర్ ఏర్పాటు చేశారు. టాప్ స్పెక్ ట్రిమ్ ధర రూ.98,707 (ఎక్స్ ఫోరూమ్) గా నిర్ధారణ చేశారు. కొత్త పల్సర్ బైక్ లో 124.58 సీసీ సింగిల్ సిలిండర్ ఇంజిన్ ఏర్పాటు చేశారు. దీని నుంచి 11.8 హెచ్ పీ, 11 ఎన్ఎం గరిష్ట టార్క్ విడుదల అవుతుంది. బైక్ వెనుక భాగంలో మోనోషాక్ సెటప్, ముందు వైపున టెలిస్కోపిక్ ఫోర్కులు ఆకట్టుకుంటున్నాయి. ముందు భాగంగా 240 ఎంఎం, వెనుక భాగంలో 130 ఎంఎం స్టాపింగ్ పవర్ డిస్కులను ఏర్పాటు చేశారు. కంబైన్డ్ బ్రేకింగ్ సిస్టమ్ తో ఈ బైక్ పనిచేస్తుంది.

పల్సర్ బైక్ అంటేనే యువతలో ఎంతో క్రేజ్ ఉంది. వీటిలోని ఎన్ సిరీస్ నుంచి విడుదలైన కొత్త ఎన్ 125 బైక్ ఎంతో స్టైలిష్ గా కనిపిస్తోంది. ఆధునిక డిజైన్, స్పోర్టివ్ లుక్ తో సందడి చేస్తోంది. బజాజ్ వాహనాలను ఇష్టపడేవారందరికీ బాగా నచ్చుతుంది. ముఖ్యంగా యువత దీని నుంచి చూపు తిప్పుకోలేరు. మార్కెట్ లోకి 2001లో పల్సర్ బైక్ లు విడుదలయ్యాయి. అప్పటి నుంచి వాటి హవా కొనసాగుతూనే ఉంది. వీటికి కొనసాగింపుగా బజాజ్ పల్సర్ ఎన్ 125 బైక్ మార్కెట్ లోకి విడుదలైంది. ప్రస్తుతం 125 సీసీ విభాగంలో టీవీఎస్ రైడర్, హీరో ఎక్స్ ట్రీమ్ బైక్ లు ఉన్నాయి. వాటికి బజాజ్ ఎన్ 125 గట్టి పోటీ ఇస్తుందని భావిస్తున్నారు.

# పుణె టెస్టులో ఓడిపోతే టీమిండియా డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరుకుంటుందా?




న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టెస్టు మ్యాచ్‌లో ఓడిన టీమిండియా రెండో మ్యాచ్ లోనూ పరాజయం అంచున నిలిచింది. మ్యాచ్ ఇంకా ముగియనప్పటికీ న్యూజిలాండ్ జోరు చూస్తుంటే వరుసగా రెండో విజయం సాధించేలా కనిపిస్తోంది. ప్రస్తుతం ఆజట్టు ఆధిక్యం 300కు పైగానే ఉంది. ఆ జట్టు చేతిలో ఇంకా 5 వికెట్లు మిగిలి ఉన్నాయి. శనివారం నాటికి వారు 400 పరుగులకు చేరుకునేలా కనిపిస్తోంది. కాబట్టి నాలుగో ఇన్నింగ్స్ లో 400 పరుగుల పెద్ద సవాలును సాధించడం అనుకున్నంత సులభం కాదు. అందుకే టీమిండియాకు మరో ఓటమి తప్పదని క్రీడా ప్రేమికుల్లో చర్చ జరుగుతోంది. ఒక వేళ ఈ మ్యాచ్ లోనూ భారత్ పరాజయం పాలైతే సిరీస్‌ను కూడా చేజార్చుకోనుంది. అలాగే, ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌కు సంబంధించిన లెక్కలు కూడా మారనున్నాయి. ప్రస్తుతం ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో 12 మ్యాచ్‌ల తర్వాత భారత్ విజయాల శాతం 68.06 శాతంగా ఉంది. 62.50 విజయ శాతంతో ఆస్ట్రేలియా రెండో స్థానంలో ఉండగా, 55.56 విజయ శాతంతో శ్రీలంక మూడో స్థానంలో ఉంది. న్యూజిలాండ్‌తో టెస్ట్ మ్యాచ్‌కు ముందు, ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ లో భారత్ కు బెర్తు ఖాయమనిపించింది. అయితే బెంగళూరు టెస్టులో ఓటమితో లెక్కలు మారిపోయా యి. ఇప్పుడు న్యూజిలాండ్‌తో జరిగే రెండో టెస్టులో భారత్ ఓడిపోతే గెలుపు శాతం 68.06 నుంచి 62.82కి పడిపోతుంది. కాబట్టి డబ్ల్యూటీసీ ఫైనల్ ఈక్వెషన్స్ సంక్లిష్టంగా మారిపోతాయి. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ లో భారత్ మొత్తం ఆరు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. అందులో ఐదు మ్యాచ్‌లు ఆస్ట్రేలియాతో జరగనున్నాయి. ఫైనల్‌కు చేరుకోవాలంటే భారత్ ఇప్పుడు మిగిలిన ఆరు మ్యాచ్‌ల్లో నాలుగింటిలో గెలవాలి. న్యూజిలాండ్‌తో మరో మ్యాచ్ మిగిలి ఉంది. ఆస్ట్రేలియాతో ఐదు మ్యాచ్‌లు ఉన్నాయి. మిగతా జట్ల ప్రదర్శనపై నాలుగు మ్యాచ్‌ల్లో గెలుపు సమీకరణం ఆధారపడి ఉండదు. నాలుగు మ్యాచ్‌లు గెలవలేకపోతే అవతలి జట్టు ఆటతీరును చూడాల్సిందే. ప్రపంచ టెస్టు సైకిల్‌లో ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికాతో శ్రీలంక ఆడనుంది. ఈ సిరీస్‌పై భారత్ ఫైనల్ బెర్తు ఖరారు కానుంది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..